క్లుప్తంగా

సేవా దృక్పథంతో పనిచేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసి శ్రీ బాలాజీ లాడ్జిని బుధవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లాభాపేక్షం కాకుండా సేవా దృక్పథంతో పని చేయాలన్నారు. లాడ్జి దినదిన అభివృద్ధి చెందాలని ప్రజలకు అందుబాటు ధరలో ఉంచాలన్నారు. అంతకు ముందు 78 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. జెడ్పీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ వచ్చిన తరువాత అన్ని రంగాలకు సీఎం బతుకుదెరువును ఇచ్చారని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక మోటార్ లైన్‌లో ఏర్పాటు చేసిన ట్రాక్టర్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టార్కర్ మెకానిక్‌లకు ఉపాధి అవకాశాలు ఎంతో తక్కువగా ఉండేవని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏడాదికి సమారు పది వేల ట్రాక్టర్ల అమ్ముడు అవుతున్నాయన్నారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, వెంకన్న, గణేష్, శివరాజు, వినోద్, రామ్‌లక్ష్మణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పెటాటీఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ క్రీడలు: వ్యాయామ ఉపాధ్యాయ సంఘం(పెటాటీఎస్) నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియామకమైన రమేష్ బాబును మంత్రి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పెటాటీఎస్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌గౌడ్, కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, పీడీ, పీఈటీలు వేణుగోపాల్, గోటూరు శ్రీనివాస్‌గౌడ్, వడెన్న, పరశురాం, అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గార్లపహాడ్ మండలం కావాలని మానవహారం




కోయిల్‌కొండ: గార్లపహాడ్ జేఏసీ మండల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గార్లపహాడ్‌లో విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో పురవీధుల వెంట గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సర్పంచ్ ఆంజనేయులు, కన్వీనర్ రామునాయక్, వెంకట్రామిరెడ్డి, రమేష్, రవి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనిట్ అధ్యక్షుడిగా లక్ష్మినర్సింహులు



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): టీఎన్‌జీఓ మహబూబ్‌నగర్ రూరల్ యూనిట్ అధ్యక్షుడిగా లక్ష్మి నర్సింహులు విశ్వనాథం ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక టీఎన్‌జీఓ భవన్‌లో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రమేష్, కార్యదర్శిగా ఇంతియాజొద్దీన్, జాయింట్ కార్యదర్శి టీనా, కోశాధికారి రాఘవేందర్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంలింగం, ప్రచార కర్యాదర్శిగా చంద్రశేఖర్, సభ్యులుగా శ్రీకాంత్, అంబికా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎస్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ సంఘాల్లో టీఎన్‌జీఓకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. క్రాంతికుమార్‌గౌడ్, చంద్రనాయక్, కృష్ణమోహన్, యుగేందర్ నాయుడు పాల్గొన్నారు.

మన్సూర్‌పల్లి తండాలో పూజలు



గండేడ్: మండల పరిధిలోని మన్సూర్‌పల్లి తండాలో నిర్వహించిన తుల్జాభవాని పూజల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి తండాలో సామూహికంగా ఈ పూజలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే మంగళవారం నుంచి ఈ పూజలు ప్రారంభమయ్యాయి. బుధవారం సామూహిక పూజల్లో పాల్గొని పూజలు చేశారు. లక్ష్మీ, బద్రూనాయక్, గిరిధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



పాన్నకల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



చిన్నాయపల్లిలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

అడ్డాకుల: మన ఊరు- మన బడితో సర్కారు బడులకు మహర్దశ ఏర్పడిందని, పేద పిల్లలు చదివే పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పొన్నకల్‌లో రూ.1.10 కోట్ల నిధులతో మన ఊరు, మన బడి కింద పాఠశాలలో డిజిటల్ తరగతులు, తాగునీరు, వంటగది, ప్రహరీ, మరుగుదొడ్లు, భోజనశాల, విద్యుదీకరణ, ఇతర మరమత్తు పనులను పూర్తి చేయించడంతో వాటిని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు గ్రామీణ క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తర్వాత సగర(ఉప్పర) సంఘం భవనాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్‌తో కలిసి ప్రారంభించారు. పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలకు రెండెకరాల స్థలాన్ని దానం చేసిన వారిని ఎమ్మెల్యే ఆల శాలువాలతో సత్కరించి అభినందించారు. పదో తరగతి విద్యార్థులకు తన తండ్రి ఆల రఘుపతిరెడ్డి జ్ఞాపకార్థం ఆల్ ఇన్ వన్ పుస్తకాలను ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో అందజేశారు. జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ కిషన్, ఎంపీడీఓ మంజుల, సర్పంచ్ కల్పన విజయ కుమార్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నేత కమలాకర్ రావు, ప్రణీల్ చందర్, జయన్నగౌడ్, జితేందర్‌రెడ్డి, ఫయాజుద్దీన్ తదితరులు ఉన్నారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యం

గండేడ్: గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గండేడ్ మండల పరిధిలోని జక్లపల్లిలో మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామాల్లో ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలను చక్కగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పాఠశాలలలో అన్ని వసతులు కల్పించాలని ప్రణాళిక రూపొందించిందన్నారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రకళ, కాంతామణి పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: విద్యావ్యవస్థ బలోపేతం కోసమే ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని చిన్నాయపల్లి ప్రాథమిక పాఠశాలలో రూ.23 లక్షలతో నిర్మించిన కిచెన్ షెడ్డు, టాయిలెట్స్, బాత్‌రూంలను, నీటివసతి సౌకర్యాలను ప్రారంభించారు. మండల పరిధిలో అన్ని పాఠశాలల్లో తగిన సౌకర్యాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మధులత, తహసీల్దార్ ఆంజనేయులు, ఛత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వైద్య పరీక్షలు



భూత్పూర్‌లో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు వైద్యాధికారి డా.బాస్కర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో 'కంటి వెలుగు' కొనసాగుతోంది. బుధవారం పది వార్డుల్లో 1,641 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 418 మందికి కంటి అద్దాలు అందజేశారు. అలాగే 155 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఇచ్చారు. గత నెల 19న ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఇప్పటివరకు 17,117 మందిని పరీక్షించి 3,799 మందికి కంటి అద్దాలు, 1,614 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేశారు.

కంటి వెలుగు ఆకస్మిక తనిఖీ

భూత్పూర్: మున్సిపాలిటీలోని 4వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం జిల్లా అదనపు వైద్యాధికారి డా.భాస్కర్ నాయక్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్య కిరణ్మయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో చేపడుతున్న కంటి వెలుగు వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి డా.మహ్మద్ అబ్దుల్ రబ్, సీహెచ్‌ఓ రామయ్య కంటివెలుగును పర్యవేక్షిస్తున్నారు. డా.రాధిక, సూపర్‌వైజర్ యాదమ్మ, సిబ్బంది జానకి, లలిత, వెంకట్ నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

అద్దాలు బాగున్నాయి..

నవాబుపేట: కంటి వెలుగులో పరీక్షలు చేసి ఇస్తున్న రీడింగ్ గ్లాసెస్ బాగున్నాయి.. మీరు కూడా వెంటనే పరీక్ష కేంద్రాలకు వచ్చి కంటి పరీక్షలు చేసుకుని అద్దాలు తీసుకోండంటూ జెడ్పీ సీఈఓ అన్నారు. బుధవారం కొల్లూర్‌లో కంటి వెలుగు శిబిరంలో ఆమె కంటి పరీక్షలు చేయించుకుని అద్దాలు తీసుకున్నారు.

- కంటి వెలుగు కార్యక్రమం చాలా మందికి అత్యంత అవసరమని అందుకే ప్రభుత్వం అందరి కోసం ఈ వినూత్న కార్యక్రమం ప్రారంభించిందని జెడ్పీ సీఈఓ జ్యోతి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కొల్లూర్‌లో కినసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ శ్రీలత, మండల వైద్యాధికారి డాక్టర్ విజయ లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వయంపాలన



భూత్పూర్‌లో..



దేవరకద్రలో..

దేవరకద్ర: పట్టణంలోని బ్రిలియంట్ గ్లామర్ స్కూల్‌లో విద్యార్థులు స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కలెక్టర్‌గా పరిపూర్ణ, డీఈఓగా శివశంకర్, ఎంపీఓగా నరేష్, ప్రిన్సిపాల్‌గా లోకేష్‌లతో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ విధులను నిర్వహించారు. అనంతరం సాయంత్రం జరిగిన అభినందన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

భూత్పూర్: మున్సిపాలిటీలోని స్వామి వివేకానంద విద్యాలయంలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా అఖిల్ రాథోడ్, ఎంఈఓగా అచ్యుత్, హెచ్‌ఎంగా బలరాం, కరస్పాండెంట్‌గా మహేష్ వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, బహుమతి ప్రదానం చేశారు.

మహిళా సంఘాలకు చేయూత



రుణాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

నవాబుపేట: ప్రభుత్వం మహిళా సంఘాలకు చేయూత నిస్తుందని, వారికి చిన్న వ్యాపారం చేసుకునేందుకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తుందని జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహిళ సంఘాలకు తక్కువ వడ్డీతో రూ.20 లక్షల రుణాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పొదుపుతో మహిళలు చాలా అభివృద్ధి చెందుతున్నారని, వారికి ప్రభుత్వం మరింత చేయూత నిచ్చి ఆర్థికంగా అభివృద్ధి చేయాలని రుణాలు అందిస్తున్నారని వివరించారు. వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, నవాబుపేట సర్పంచ్ గోపాల్‌గౌడ్, తాహేర్, జీవరత్నం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా రమేష్‌గౌడ్



అడ్డాకుల: మండలంలోని కందూర్ శివారులో స్వయంభూగా వెలిసిన శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం పాలక మండలి చైర్మన్‌గా గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు రమేష్‌గౌడ్‌ను ఎంపిక చేశారు. బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నూతన కమిటీకి అన్నాసాగర్‌లో నియామక పత్రాన్ని అందజేశారు. చైర్మన్‌గా రమేష్‌గౌడ్, సభ్యులుగా రాచాల ప్రభాకర్‌రెడ్డి, చంద్రమౌళి యాదవ్, నక్క రమేష్‌యాదవ్, కొత్త లక్ష్మయ్య, భువనేశ్వరి, హరిజన్ రామకృష్ణ, తమ్మలి రామలింగంను ఎంపిక చేశారు. నూతన పాలకమండలి ఈ నెల 12న ఆలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిసింది. ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన చైర్మన్ రమేష్‌గౌడ్ తెలిపారు.

మౌలిక వసతులతోనే గ్రామాభివృద్ధి



మోతీఘణాపూర్‌లో గ్రామ సచివాలాయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వాల్యానాయక్

బాలానగర్: గ్రామంలో మౌలిక సదుపాయాలు అన్ని ఉన్నప్పుడే గ్రామం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్ర గిరిజన కోపరేటివ్ చైర్మన్ వాల్యానాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మోతీఘణపూర్‌లో రూ.20 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులతో నిర్మించబోయే గ్రామసచివాలయ నిర్మాణంతో పాటు, గ్రామపంచాయతీ నిధులు రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల పనులను ఆయన భూమిపూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో చేపట్టిన పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అంతకు ముందు గ్రామానికి చెందిన కమ్మరి ఆచారి కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. సర్పంచ్ మాలతి, ప్రతాప్ రెడ్డి, బాలునాయక్, నాగేందర్ నాయక్, షమీమ్ పాల్గొన్నారు.

పశువులకు గర్భధారణ చికిత్సలు



దేవరకద్ర: మండల పరిధిలోని గోపన్‌పల్లిలో బుధవారం పశువులకు గర్భధారణ చికిత్సలు నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రషీద్, పశువైద్యాధికారి జీషన్‌అలీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భసంచికి సంబంధించిన వ్యాధులకు, కృత్రిమ గార్భధారణ వంటి చికిత్సలు నిర్వహించారు. 175 ఆవులు, గేదెలు, దూడలకు శిబిరంలో చికిత్సలు నిర్వహించి కావాల్సిన మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ రజిత, ఎంపీటీసీ ఆంజనేయులు, అరుణ, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూతోనే సమస్యలు పరిష్కారం



మిడ్జిల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

మహమ్మదాబాద్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే ఒకే ఒక్క సంఘం ఏదైనా ఉన్నదంటే అది పీఆర్‌టీయూ సంఘమేనని గుర్రం చెన్నకేశవరెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల, జూలపల్లి, మహమ్మదాబాద్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి ఆయన ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పీఆర్‌సీ విషయంలో నిన్న వెలువడిన పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ విషయంలో ముందు ప్రభుత్వానికి సూచించి, జీఓలు తీసుకొచ్చిన ఘనత మన సంఘానిదేనని తెలిపారు. వచ్చే జూన్ నాటికి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గానికి నగదు రహిత హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం అధ్యక్షుడు విజయానంద్‌రెడ్డి, పత్రిక సంపాదకులు కృష్ణారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, జైపాల్‌రెడ్డి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి

అడ్డాకుల: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ శాసన మండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ పాఠశాలలో బుధవారం ఆయన ఉపాధ్యాయులను కలిసి ప్రచారం చేపట్టారు. హరినాథ్, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చారెడ్డి, రాంచంద్రయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మిడ్జిల్: తెలంగాణలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ పీఆర్‌టీయూ ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రఘురాంరెడ్డి, రాజేందర్‌గౌడ్, రవికుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూంలు

స్టేషన్ మహబూబ్‌నగర్: అర్హులైన వారికి డబుల్‌బెడ్ రూంలు కేటాయించాలని వైఎస్సార్‌టీపీ నాయకులు, వైఎస్సార్ విగ్రహాల పరిరక్షణ కమిటీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఆర్.రవిప్రకాశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మహేందర్‌జీ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికార పార్టీ చెందిన వారికే డబుల్‌బెడ్‌రూంలు ఇస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులకు డబుల్‌బెడ్ రూంలు ఇళ్లు కట్టబెట్టి నిరుపేదలను విస్మరించారని విమర్శించారు. నిరుపేద ప్రజలకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుందన్నారు.

శివపార్వతుల కల్యాణం

బాలానగర్: మండల కేంద్రం అమ్మపల్లిలోని శ్రీమన్నారాయణ ఆలయంలో శివపార్వతుల కల్యాణం కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా శివస్వాములు ఆలపించిన పార్వతీపరమేశ్వరుల భక్తిగీతాలతో, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పదులు సంఖ్యలో శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు 'సహకారం'

- రూ.కోటి ఎరువులు, విత్తనాల పంపిణీ
- 92 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
- సంఘానికి రూ.అర కోటికి పైగా కమీషన్

నవాబుపేట: సహకార సంఘం రైతులకు చేదోడుగా నిలిచి వారికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు సరఫరా చేసింది. మండలం మొత్తం దాదాపుగా రూ.కోటి ఎరువులు, విత్తనాలు సరఫరా చేసి అందించారు. గతంలో ఎరువులు విత్తనాల కోసం మండల కేంద్రానికి వచ్చేవారు. అది కూడా ఎరువుల కోసం క్యూలు కట్టాల్సి వచ్చేది. దీంతో ఎరువులకు రైతుల చెంతకే వారి గ్రామాలకే తరలించి వారికి అందించే ఏర్పాట్లు చేశారు. సహకార సంఘం ద్వారా మండలంలో 6 కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు విత్తనాలు, ఎరువులు అందించారు. రెండు నెలల వ్యవధిలోనే ఏకంగా రూ.కోటి విలువైన ఎరువులు, విత్తనాలు సరఫరా చేశారు. ప్రధానంగా వరి విత్తనం, కంది విత్తనాలు సహకార సంఘం ద్వారా అందించి రైతుల ఇబ్బంది తొలగించింది.

రూ.40 లక్షలకు పైగానే కమీషన్..

మండలంలో రైతు ధాన్యం కొనుగోలు చేసి, వాటికి గాను సహకార సంఘానికి దాదాపుగా రూ.40 లక్షలకు పైగానే కమీషన్ రూపంలో ఆదాయం చేకూరింది. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు మండలంలో 6 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసి 92 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు.

మహిళ సంఘాలకు రూ.16 లక్షలు

మండలంలో మహిళ సంఘాల ద్వారా మండలంలో 9 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో దాదాపుగా 60 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా.. వాటికి గాను దాదాపుగా రూ.16 లక్షలు సంఘాలకు కమీషన్ ద్వారా ఆదాయం చేకూరింది.

రైతుల చెంతకే..

సహకార సంఘం రైతుల చెంతకే వెళ్లి వారికి కావాల్సిన అన్ని రకాల సహకారాలు చేయటం ధ్యేయంగా పనిచేస్తోంది. అందుకే మండలంలో 6 గ్రామాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేసి అక్కడే విత్తనాలు, ఎరువులు అందించే కేంద్రాలు ప్రారంభించాం. ప్రత్యేకంగా మండల కేంద్రంలో శాశ్వత కౌంటర్ ఏర్పాటు చేసి అన్ని రకాల ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాం. ధాన్యం కొనుగోలు చేసి దాదాపుగా రూ.50 లక్షల కమీషన్ ద్వారా సంఘానికి ఆదాయం సమకూర్చాం.

– నర్సింహులు, పీఏసీఎస్ చైర్మన్, నవాబుపేట మండలం

రైతులపై చిత్తశుద్ధిలేని సీఎం : బీజేపీ



అమిస్తాపూర్‌లో బీజేపీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న చింతల రాంచంద్రారెడ్డి

భూత్పూర్: సీఎం కేసీఆర్‌కు రైతులపై చిత్తశుద్ధి లేదని, ప్రజలకు అందుబాటులో లేకుండా ఫామ్ హౌస్‌కే పరిమితమౌతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని అమిస్తాపూర్ సమీపంలోని గాంధ్ల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో చింతల రాంచంద్రారెడ్డి మాట్లాడారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా, ఉచిత విద్యుత్తు, ఉచితంగా ఎరువుల పంపిణీ, ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ రైతులను నట్టేట ముంచుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వీరబ్రహ్మాచారి, పద్మాజారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు, డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సెలింగ్



కోయిల్‌కొండలో ట్రాఫిక్ నిబంధనలపై డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ శ్రీనయ్య

కోయిల్‌కొండ: వాహనాలు నడిపే డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ శ్రీనయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆటో, జీపు డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సెలింగ్ ఇచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం తాగరాదని, లైసెన్సులు, బండికి సంబంధించిన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించరాదని, ఇది వారికి ఇతరులకు ప్రమాదమని తెలియజేశారు.

దేవరకద్రలో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు

దేవరకద్ర: మండల కేంద్రంలో బుధవారం పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ భగవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కోయిల్‌సాగర్ రోడ్, రాయిచూర్ రోడ్, అమ్మాపూర్ రోడ్‌లో తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులు, కార్లలో వెళ్తున్న వారిని బ్రీత్‌అనలైజ్ చేయించారు.

వరి మడుల్లో తక్కువ నీటిని పెట్టాలి



వరి పంటను పరిశీలిస్తున్న సిద్ధార్థ

మిడ్జిల్: ముందుగా వరి నాట్లు వేసిన మడుల్లో రైతులు నీటిని తక్కువగా పెట్టాలని మండల వ్యవసాయ అధికారి సిద్ధార్థ సూచించారు. బుధవారం మండల పరిధిలోని మున్ననూర్‌లోని వరి పంటలను పరిశీలించారు. వరి పంటలకు ఈ సంవత్సరం విపరీతమైన తెగుళ్లు రావడం గుర్తించామన్నారు. రైతులు హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు యూరియాలో కలిపి చల్లుకోవాలని సూచించారు. తర్వాత రెండు, మూడు రోజుల్లో ప్రొఫినొపాస్, హెక్సాకొనజోల్ 500 ఎం.ఎల్ చీలేటడ జింక్ 300 గ్రాములు పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు. ఏఓ వెంట రైతులు భగత్, ఆంజనేయులు, శేఖర్ ఉన్నారు.

కూలీల సంఖ్యను పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న జేడీఎం కృష్ణయ్య

కోయిల్‌కొండ: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని జేడీఎం కృష్ణయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని, కూలీల సంఖ్యను పెంచాలని, ఉపాధిహామీలో వంద రోజులు పూర్తయిన వారి కుటుంబాల్లో ఒకరికి ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామాల్లో చేపడుతున్న శ్మశాన వాటిక, క్రీడా ప్రాంగణాలను, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాములు, డీపీఎం నవీద్, సూపరింటెండెంట్ హరిశ్చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లికి చెందిన సుధాకర్ (58) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. మృతుని అంత్యక్రియలు నిర్వహించేందుకు బాధిత కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతుండగా.. విషయం తెలుసుకున్న మృతుడి స్నేహితులు రూ.10 వేలను పోగుచేసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్లగౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.